Eenadu, Andhra Pradesh
Wednesday, August 04, 2016

# గెయిల్, హెచ్‌సీఎల్‌లతో కలిసి గోదావరి గ్యాస్ కంపెనీ ఏర్పాటు

## ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం

**ఈనాడు, అమరావతి:** ఉభయగోదావరి జిల్లాల పరిధిలో గ్యాస్ సరఫరా పైపులైను వేసేందుకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెయిల్, హెచ్‌సీఎల్‌లతో కలిసి "గోదావరి గ్యాస్ కంపెనీ" పేరిట ఓ జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేసింది. బుధవారం విజయవాడలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో సంబంధిత సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం గోదావరి గ్యాస్ కంపెనీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గెయిల్‌కు కలిపి 74 శాతం; హెచ్‌సీఎల్‌కు 26 శాతం ఈక్విటీ ఉంటుంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో ఈ కంపెనీ గ్యాస్ పైపులైను వేస్తుంది. దీని వల్ల గృహ వినియోగదారులు, వాణిజ్య వాడకం దారులు, పరిశ్రమలు, రవాణా రంగానికి మేలు చేకూరనుంది. రెండు జిల్లాల్లోని పరిశ్రమలకు కూడా ఇది ఎంతో ఉపయోగం.